RNI-TELTEL/2017/72695

9 నవంబర్ 2022

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :251

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



స్టాఫ్ రిపోర్టర్లు కావలెను...

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.8142325167


## ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో

# స్టే ఎత్తివేసిన హైకోర్టు

- 'ఎమ్మెల్యేల కొనుగోలు' కేసులో దర్యాప్తుపై స్టే ఎత్తివేసిన తెలంగాణ హైకోర్టు
- మొయినాబాద్ ఫామ్ హౌస్ వేదికగా ఎమ్మెల్యేల కొనుగోలు యత్నం
- రెడ్ హ్యాండెడ్ గా నిందితులను పట్టుకున్న పోలీసులు
- పోలీసుల దర్యాప్తుపై గతంలో స్టే విధించిన హైకోర్టు
- నిందితుల కస్టడీకి పోలీసులు ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చన్న హైకోర్టు



హైదరాబాద్(శుభ తెలంగాణ): మునుగోడు ఉప ఎన్నికల పోలింగ్ కు కొన్ని రోజుల ముందు టీఆర్ఎస్ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ముగ్గురు వ్యక్తులు యత్నించిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసులో పోలీసుల దర్యాప్తుపై స్టే విధించిన తెలంగాణ హైకోర్టు... తాజాగా ఆ స్టేను ఎత్తివేసింది. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు దర్యాప్తు చేసుకోవచ్చంటూ హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. అంతేకాకుండా ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలంటూ బీజేపీ దాఖలు చేసిన పిటిషన్ ను పెండింగ్ లో పెట్టింది. మొయినాబాద్ పరిధిలోని టీఆర్ఎస్ ఎమ్మెల్యేకు చెందిన ఫామ్ హౌస్ లో ఆ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే దిశగా రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ లు చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముందుగానే పోలీసులకు సమాచారం అందజేయగా... నిందితులను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అయితే నిందితుల కస్టడీకి తొలుత ఏసీబీ కోర్టు నిరాకరించగా... పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. నిందితుల రిమాండ్ కు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు... కేసు దర్యాప్తుపై మాత్రం స్టే విధించింది. తాజాగా దర్యాప్తుపై స్టేను హైకోర్టు ఎత్తివేసింది. నిందితుల రిమాండ్ కు కూడా పోలీసులు ట్రయల్ కోర్టులో పిటిషన్లు దాఖలు చేసుకోవచ్చని తెలిపింది.



## రామచంద్ర భారతిపై మరో కేసు నమోదు

- ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో కీలక నిందితుడు రామచంద్ర భారతి
- నకిలీ ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ తయారు చేసుకున్నారన్న ఆరోపణ
- ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫిర్యాదుతో బంజారా హిల్స్ పీఎస్ లో కేసు నమోదు

వివరాలు 2లో..

## తెలంగాణలో పాక్షిక చంద్ర గ్రహణం



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడింది. చంద్రగ్రహణాన్ని వీక్షించేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. భారత్ వ్యాప్తంగా మధ్యాహ్నం 2:39 గంటలకు గ్రహణం ప్రారంభం కాగా, తెలంగాణలో మాత్రం

వివరాలు 2లో..

## విభజన సమస్యలపై ఈ నెల 23న కీలక భేటీ....

తప్పనిసరిగా రావాలంటూ ఏపీ, తెలంగాణలకు సమాచారం పంపిన కేంద్రం

- 2014లో విడిపోయిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్
- ఇప్పటికీ పరిష్కారం కాని పలు సమస్యలు
- మరోసారి చర్చలకు ముహూర్తం నిర్ణయించిన కేంద్రం
- కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో సమావేశం




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎనిమిదేళ్ల కింద ట ఏపీ, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోయిన సంగతి తెలిసిందే. విభజన చట్టంలోని హామీలు, ఇతర అంశాలు పూర్తిచేసేందుకు పదేళ్ల

వివరాలు 2లో..

## ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊరట

- ఓబులాపురం మైనింగ్ కంపెనీ కేసులో క్లీన్ చిట్
- శ్రీలక్ష్మిపై అభియోగాలను కొట్టేసిన కోర్టు
- ఏపీ సీఎస్ గా నియామకం కావడానికి శ్రీలక్ష్మికి తొలగిన అడ్డంకులు



వివరాలు 2లో..

## సింగరేణిని ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రం కుట్ర



హైదరాబాద్(శుభ తెలంగాణ): రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ రీ ఓపెన్ చేయించడానికి తరఫున ఎన్నో పోరాటాలు చేశామన్నా రు ఆ పార్టీ జాతీయ కార్యద ర్శి చాడ వెంకట రెడ్డి. ఏడాది నుంచి పని

వివరాలు 2లో..

## కమ్యూనిస్టుల మద్దతుతోనే

# మునుగోడులో గెలిచినం

- కమ్యూనిస్టుల ప్రచారంతోనే మునుగోడులో టీఆర్ఎస్ కు గెలుపు: మంత్రి జగదీశ్ రెడ్డి
- మునుగోడులో వామపక్షాలతో కలిసి పోటీ చేసిన టీఆర్ఎస్
- కూసుకుంట్లను వెంటేసుకుని వామపక్ష పార్టీల కార్యాలయాలకు వెళ్లిన జగదీశ్ రెడ్డి
- భవిష్యత్తులోనూ వామపక్షాలతో కలిసి సాగనున్నట్లు వెల్లడి




వివరాలు 2లో..

## ఎమ్మెల్యే సారు రాజీనామా చేయండి..



హైదరాబాద్(శుభ తెలంగాణ): మునుగోడు ఉప ఎన్నికతో ఎమ్మెల్యేల రాజీనామా డిమాండ్లు రాష్ట్రంలో ఊపందుకున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తరచూ ఫోన్లు వస్తున్నాయి. రాజీనామా చేస్తేనే తమ ఊరుతో పాటు నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎమ్మెల్యేలకు ఫోన్లు చేస్తున్నారు. ఈ కాల్స్?పై కొందరు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేస్తుండగా.. మరికొందరు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా కాల్ కట్ చేస్తున్నారు. తాజాగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్?కు కూడా రాజీనామా చేయాలని ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇది వైరల్ అయింది.

**సారు రాజీనామా చేయండి..**

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్?కు ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. సార్ మీరు కూడా రాజీనామా

వివరాలు 2లో..



## 40 రోజుల్లో 32 లక్షల పెళ్లిళ్లు..

రూ. 3.75లక్షల కోట్ల వ్యాపారం!

హైదరాబాద్(శుభ తెలంగాణ): వచ్చే రెండు నెలల్లో దేశ వ్యాప్తంగా 32 లక్షల పెళ్లిళ్లు జరగనున్నాయని తెలుస్తోంది. ముహూర్తాలు నవంబర్ 4 నుంచి డిసెంబర్ 14 వరకు ఉండటంతో వివాహాలకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ సీజన్ లో పెళ్లిళ్ల ద్వారా సుమారు 3లక్షల 75 కోట్ల లావాదేవీలు జరుగుతాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రేడర్స్ అంచనా వేసింది. ఆ సంస్థ నిర్వహించిన సర్వేలో దేశ వ్యాప్తంగా 35 నగరాల్లో

వివరాలు 2లో..

## నవంబరు 15న ట్రంప్ కీలక ప్రకటన..

# మళ్లీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ ?

- 2020 ఎన్నికల్లో ఓటమిపాలైన ట్రంప్
- ఒహాయోలో ఎన్నికల ప్రచారంలో ఆసక్తికర వ్యాఖ్యలు
- నవంబరు 15న అతిపెద్ద ప్రకటన చేస్తానని వెల్లడి



అమెరికాలో మధ్యంతర ఎన్నికల పోలింగ్ జరు గుతున్న తరుణంలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. నవంబరు 15న ఫ్లోరిడాలో చాలా పెద్ద ప్రకటన చేస్తానని ఆయన వెల్లడించారు. ఒహియో ప్రాంతంలో జరిగిన మధ్యంతర ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఈవిషయాన్ని ట్రంప్ తెలిపారు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల పోటీలో ఉంటాననే అంశాన్ని ఆ రోజున ట్రంప్ ప్రకటిస్తారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. మధ్యంతర ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు అధ్యక్ష ఎన్నికల్లో పోటీపై ప్రకటన

వివరాలు 2లో..



## బాల్క సుమన్ కాదు.. బానిస సుమన్

- దొర పక్కన కూర్చొనే సరికి బాల్కసుమన్ కు దొర పోకడలు వచ్చాయి:షర్మిల
- రూ.100 లేవన్న బాల్క సుమన్ కు.. వందల కోట్లు ఎట్లొచ్చినయ్:షర్మిల

వివరాలు 2లో..

# జర్నలిస్టుకు ఆర్థిక సాయం

**కూకట్ పల్లి,** : గుండెపోటుకు గురై కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గము శంషాబాద్ మండలానికి చెందిన సీనియర్ రిపోర్టర్ మనోహర్ త్వరగా కోలుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు మ్యాడం మధు, శ్రీనివాస్, భుజంగ రెడ్డి, భీమయ్య, దామోదర్ రెడ్డి, సూర్యనారాయణ, బాలు, రఘు, శ్రీకాంత్, చంద్రకాంత్, శివ చరణ్, రాము, నర్సింహ, వినయ్, నరేందర్, వినోద్ తదితరుల నేతృత్వంలో మంగళవారం నాడు నగరంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మనోహర్ ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వైద్యులతో మంత్రి మాట్లాడి తెలుసుకున్నారు. లక్ష రూపాయలు వైద్య ఖర్చుల కోసం అందజేసారు. మనోహర్ కు అండగా ఉంటానని ఈ సందర్భంగా యువనేత కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు.

# జర్నలిస్టు వైద్యం నిమిత్తం లక్ష సహాయం

**కూకట్ పల్లి,** : రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అధ్వర్యంలో గుండెపోటుతో గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వార్త సీనియర్ రిపోర్టర్ మనోహర్ వైద్య ఖర్చుల కోసం లక్ష రూపాయలు అందజేశారు. శంషాబాద్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి బృందం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. చంద్రారెడ్డి అన్న, అతని స్నేహితుల బృందానికి మా జర్నలిస్టుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మనోహర్ అన్నను ఆదుకోవడానికి ఆపద కాలంలో ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊరట

ఓబులాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) నుంచి ముడుపులు స్వీకరించారన్న కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి ఆమెపై మోపిన అభియోగాలను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. శ్రీలక్ష్మిని నిర్దోషిగా పరిగణిస్తూ, ఈ కేసులో ఆమెకు క్లీన్ చిట్ ఇస్తూ మంగళవారం హైకోర్టు తీర్పు చెప్పింది. ఓఎంసీ ముడుపుల వ్యవహారంలో సీబీఐ కేసు నమోదు చేయడంతో శ్రీలక్ష్మి ఏడాదిపాటు జైలులో గడపాల్సి వచ్చింది. సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి 2004-09 కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా విధులు నిర్వహించారు. ఆ సమయంలో మైనింగ్ లీజులు పొందేందుకు శ్రీలక్ష్మి సహకరించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందుకు గాను ఆమె భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నారని ప్రచారం జరిగింది. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన సీబీఐ అధికారులు శ్రీలక్ష్మిని అరెస్టు చేసి జైలుకు పంపారు. తాజాగా ఈ కేసును హైకోర్టు విచారించింది. శ్రీలక్ష్మిపై అభియోగాలకు సరైన ఆధారాలు లేవని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో శ్రీలక్ష్మికి క్లీన్ చిట్ ఇచ్చింది. దీంతో ఆంధ్రప్రదేశ్ కు చీఫ్ సెక్రెటరీగా శ్రీలక్ష్మి నియామకానికి అడ్డంకులు తొలిగినట్టయింది. అయితే, ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసే అవకాశం ఉందని సీబీఐ అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే గాలి జనార్దన్ రెడ్డి కేసులో సుప్రీంకోర్టులో సీబీఐ పోరాడుతోంది.

# విభజన సమస్యలపై ఈ నెల 23న కీలక భేటీ....

-మొదటి పేజి తరువాయి

గడువుగా పేర్కొన్నారు. అయితే, విభజన సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో, ఇరు రాష్ట్రాలతో చర్చలకు కేంద్రం ముహూర్తం నిర్ణయించింది. ఈ నెల 23న దేశ రాజధాని ఢిల్లీలో విభజన సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసింది. ఈ కీలక భేటీకి తప్పనిసరిగా హాజరు కావాలంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్ర హెూంశాఖ సమాచారం పంపింది. కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా నేతృత్వంలో జరిగే ఈ సమావేశంలో తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించనున్నారు.

# తెలంగాణలో పాక్షిక చంద్ర గ్రహణం

-మొదటి పేజి తరువాయి

సాయంత్రం 5:40 గంటలకు ప్రారంభమైంది. ఈ గ్రహణం సాయంత్రం 6:19 గంటల వరకు కొనసాగింది. మొత్తంగా తెలంగాణలో 39 నిమిషాల పాటు గ్రహణం కనిపించింది. పాక్షిక చంద్రగ్రహణాన్ని వీక్షించడంతో పాటు తమ కెమెరాల్లో బంధించారు. అసోంలోని గుహవాటిలో అత్యధికంగా ఒక గంట 43 నిమిషాల పాటు కనిపించింది. గ్రహణం ముగియడంతో ప్రజలు గ్రహణం విడుపు స్నానాలు చేస్తున్నారు. అయితే ఈశాన్య రాష్ట్రాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడింది. ఈ ఏడాదిలో ఇదే చివరి సంపూర్ణ చంద్రగ్రహణం. 580 ఏళ్ల తర్వాత తొలిసారి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడింది. మళ్లీ 2025 మార్చి 14న సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. అక్టోబర్ 25వ తేదీన సూర్యగ్రహణం ఏర్పడిన సంగతి తెలిసిందే. అలాగే చంద్రగ్రహణం కారణంగా రాష్ట్రంలోని యాదాద్రి ఆలయం, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబ, కాళేశ్వరం, వరంగల్ భద్రకాళి ఆలయంతో పాటు పలు ఉప ఆలయాలను కూడా మూసివేశారు.

# 40 రోజుల్లో 32 లక్షల పెళ్లిళ్లు..

-మొదటి పేజి తరువాయి

4 వేల 302 మంది వర్తకులు, సర్వీస్ ప్రొవైడర్ల నుంచి వివరాలు సేకరించింది. ఒక్క ఢిల్లీ లోనే ఈ సీజన్ లో 3లక్షల ఐదు వేల పెళ్లిళ్లు జరగనున్నాయని..దాని ద్వారా 75 వేల కోట్ల మేర వ్యాపారం జరిగే అవకాశం ఉందని సీఏటీఐ సెక్రటరీ జనరల్ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. వచ్చే పెళ్ల సీజన్ వచ్చే జెలై వరకు కొనసాగుతుందిని అంచనా వేస్తున్నారు.

# ఎమ్మెల్యే సారు రాజీనామా చేయండి..

-మొదటి పేజి తరువాయి

చేయండి..నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కోరాడు. ఇందిరా కాలనీకి చెందిన నాగార్జున శంకర్ నాయక్?కు ఫోన్ చేశాడు. మహబూబాబాద్ పట్టణంలో అభివృద్ధి లేదని..రాజీనామా చేస్తే డెవలప్ అవుతుందన్నాడు. అయితే శంకర్ నాయక్ ఫోన్?ను ఆయన పీఏ ఎత్తి సమాధానం చెప్పాడు. ఆఫీసుకు వచ్చి బాధలు, కష్టాలు సార్?తో చెప్పుకోవాలని పీఏ సమాధానం ఇచ్చాడు.

# జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు పరస్పరం సహకరించుకోవాలి: మైనంపల్లి



**అల్వాల్,** : జర్నలిస్టులు ప్రజా ప్రతినిధులు పరస్పరం సహాయ సహకారాలు అందించుకుంటూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మల్కాజగిరి శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు కోరారు. మంగళవారం ఆల్వాల్ లో జరిగిన టీయూడబ్ల్యూజే నియోజకవర్గ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. ఆరోగ్య భద్రత విషయంలో తన వంతు సహకారం అందిస్తానని ఇందుకు ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ను కల్పించేందుకు ఆర్థికంగా చేయూతనిస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర వాటిలలో జర్నలిస్టులకు తప్పకుండా లబ్ధి చేకూరేలా చూస్తానని హామీని ఇచ్చారు. నాయకులు తెలిసి తెలవకుండా తప్పులు చేసినప్పుడు వాటిని సరిదిద్దే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. ఒకరు చేసే తప్పులను సమిష్టిగా చూడవద్దని ఒడిదుడుకులు ఉన్నాయని గుర్తు చేశారు. ఒక వ్యక్తి చేసే తప్పులు ఆ పార్టీ చేసే తప్పుగా చూడవద్దని కోరారు. స్వీయ నియంత్రణతో సమాజానికి ఉపయోగపడే విధంగా తమ విధులను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## జేబు సంఘాలతో ఒరిగేది ఏమీ లేదు

-జిల్లా జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గమని ప్రభుత్వ తమ జేబులో ఉందని చెప్పుకునే సంఘాలతో ఒరిగేది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజు స్పష్టం చేశారు. మంగళవారం మల్కాజగిరి నియోజకవర్గం టీయూడబ్ల్యూజే కార్యవర్గ సమావేశం పంజాబీ కమిటీ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కొందరు జర్నలిస్టులను తమ సంఘంతోనే జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందుతాయని, తమది ప్రభుత్వం జేబు సంఘం అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆ సంఘం నాయకులు చెప్పినట్లే ప్రభుత్వం వింటే జర్నలిస్టుల సమస్యలను ఇట్టే పరిష్కరించవచ్చు కదా అని ప్రశ్నించారు. ఏమి సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టంచవద్దని హితవు పలికారు. తమ సంఘం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. మల్కాజిగిరి ప్రాంతంలో నెలకొన్న జర్నలిస్ట్ సమస్యలను స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రధానంగా ఆరోగ్య భద్రత విషయంలో జర్నలిస్ట్ కుటుంబాలకు ప్రైవేట్ హెల్త్ స్కీములను అందించేందుకు ఎమ్మెల్యే ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందేలా కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్య వచ్చిన తాను ముందుండి పరిష్కారంకు పోరాటం చేస్తానన్నారు. జిల్లా జర్నలిస్టుల కోసం ముచువల్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సొసైటీ ద్వారా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అందరూ సమిష్టిగా ఉంటేనే సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేయడంతో పాటు కమిటీలను నియమించారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు మోతే వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బిక్షపతి, మల్కాజిగిరి అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి, మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు ప్రసాద్, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాధవ రాయుడు, మహేష్, ఆల్వాల్ ప్రెస్ క్లబ్, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రామచంద్ర భారతిపై మరో కేసు నమోదు

**హైదరాబాద్ :** టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు యత్నించిన రామచంద్ర భారతి అలియాస్ సతీశ్ శర్మపై మరో కేసు నమోదైంది. రెండు రోజుల క్రితం రామచంద్ర భారతిపై తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామచంద్ర భారతి ఫేక్ ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇతర ఫేక్ కార్డులను కలిగి ఉన్నారని, వాటిపై దర్యాప్తు చేపట్టాలని ఫిర్యాదులో రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రాచమంద్రభారతి, సింహాయాజి, నందకుమార్‌లో చంచల్‌గూడ జైల్లో ఉన్న విషయం విదితమే. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేలను కొనుగోలు కేసులో పట్టుబడ్డ ముగ్గురు నిందితుల దర్యాప్తుపై కోర్టు స్టే ఎత్తేసింది. బీజేపీ పిటిషన్‌ను కోర్టు పెండింగ్‌లో పెట్టింది. పిటిషన్‌పై లోతైన విచారణ కొనసాగించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. ఈ కేసులో మొయినాబాద్ పోలీసులు దర్యాప్తు చేసుకోవచ్చని కోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 18వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

ఎమ్మెల్యేలను ప్రలోభపెడుతున్నారనే ఆరోపణలతో మొయినాబాద్ ఫాం హౌస్‌లో 26వ తేదీ రాత్రి రామచంద్ర భారత అలియాస్ సతీశ్ శర్మ, సింహయాజీ, నంద కుమార్‌లను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే రేగ కాంతారావులను పార్టీ ఫిరాయించేలా ప్రలోభపెట్టారని పోలీసులు తెలిపారు.

# బాల్క సుమన్ కాదు.. బానిస సుమన్

**మంచిర్యాల** : టీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు తన వద్ద వంద రూపాయలు కూడా లేవని చెప్పిన బాల్క సుమన్ కు ఇప్పుడు వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర ఇవాళ 203వ రోజుకు చేరుకుంది.పాదయాత్రలో భాగంగా చెన్నూరు నియోజక వర్గం భీమారం మండల కేంద్రానికి చేరుకున్న షర్మిల బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఎమ్మెల్యే బాల్క సుమన్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ షర్మిల.. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు ఎమ్మెల్యే కాస్త రౌడీ సుమన్ అయ్యాడన్నారు. బాల్క సుమన్ చేసేది మొత్తం రౌడీయిజమేనని ఆరోపించారు.

ఎన్నికల్లో ఈ బాల్క సుమన్ ను కేసీఆర్ నా కొడుకు అని అన్నాడు. ఏదైనా సరే కొట్లాడి సాధించుకోగలడు అని కేసీఆర్ అన్నాడట.. బాల్క సుమన్ కేసీఆర్ కు కొడుకు అయితే సిరిసిల్ల ఎలా ఉంది...? చెన్నూరు ఎలా ఉంది..? అని ప్రశ్నించారు. తనను కొడుకు అన్నందుకు బాల్క సుమన్ కేసీఅర్ మీద, కేటీఆర్ మీద ఈగ కూడా వాలనివ్వడని అంటున్నాడట అని షర్మిల విమర్శించారు.

# కమ్యూనిస్టుల మద్దతులోనే మునుగోడులో గెలిచినం

**హైదరాబాద్ :** హెూరాహెూరీగా సాగిన మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం పార్టీలతో కలిసి పోటీ చేసిన టీఆర్ఎస్ విజయబావుటా ఎగురవేసింది. ఈ క్రమంలో మంగళవారం హైదరాబాద్ లోని సీపీఐ, సీపీఎం పార్టీల కార్యాలయాలకు వచ్చిన జగదీశ్ రెడ్డి... ఆ పార్టీ నేతలు కూనంనేని సాంబశివరావు, చాడా వెంకట్ రెడ్డి, తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డిలతో భేటీ అయ్యారు. టీఆర్ఎస్ గెలుపునకు కృషి చేసినందుకు కమ్యూనిస్టు పార్టీల నేతలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డి... మునుగోడు ఎన్నికల్లో కమ్యూనిస్టుల ప్రచారంతోనే టీఆర్ఎస్ విజయం సాధించిందని చెప్పారు. భవిష్యత్తులోనూ కమ్యూనిస్టులతో కలిసే ముందుకు సాగాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ ప్రతిపాదనకు సీపీఐ, సీపీఎం నేతలు కూడా సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ద్వారా తెలంగాణను పెద్ద విపత్తు నుంచి కాపాడామనే సంతోషం తమకూ ఉందని ఈ సందర్భంగా కూనంనేని తెలిపారు.

# సింగరేణిని ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రం కుట్ర

-మొదటి పేజి తరువాయి

చేస్తున్న ఫ్యాక్టరీని ఓపెన్ చేయడానికి ప్రధాని మోడీ రావడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రామగుండంతో పాటు సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. మోడీ పర్యటన సందర్భంగా నిరసనలకు పిలుపునిచ్చారు లీడర్లు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ తెలంగాణ కు వరప్రసాదం లాంటిదని చాడ వెంకట్ రెడ్డి అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పున:ప్రారంభానికి ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనకు వస్తున్నారని విమర్శించారు. అక్రమంగా ఏపీలో కలిపిన భద్రాచలం మండలానికి సంబంధించిన ఐదు గ్రామాలు తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారం బొగ్గుబావుల ఆధారితంగా నడుస్తుందన్నారు.

# నవంబరు 15న ట్రంప్ కీలక ప్రకటన.. మళ్లీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ ?

-మొదటి పేజి తరువాయి

చేయకుంటేనే మంచిదని ఆయనకు సన్నిహిత వర్గాలు సూచించినట్లు తెలుస్తోంది. ట్రంప్ మాత్రం వీలైనంత త్వరగా తన రాజకీయ ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం.

**2016, 2020 సంవత్సరాల్లో..**

2016 సంవత్సరంలో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2020లో రెండోసారి పోటీ చేయగా.. డెమొక్రటిక్ పార్టీ నేత జో బైడెన్ చేతిలో ఓడిపోయారు. దీంతో 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మూడోసారి పోటీ చేయాలని ట్రంప్ డిసైడ్ అయినట్లు అమెరికా మీడియాలో వార్తలు వస్తున్నాయి.

**గంపెడు ఆశలు పెట్టుకున్న ట్రంప్..**

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నాలుగేళ్ల పదవీకాలంలో రెండేళ్లు పూర్తయ్యాయి. దీంతో ఇవాళ మధ్యంతర ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. ఇందులో వచ్చే ఫలితాలు అత్యంత కీలకంగా మారనున్నాయి. ఈ ఫలితాల ప్రభావం ప్రస్తుత అధ్యక్షుడు, డెమొక్రటిక్ పార్టీ నేత బైడెన్ మిగిలిన రెండేళ్ల పదవీ కాలంపై పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు మధ్యంతర ఎన్నికలను మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సీరియస్ తీసుకున్నారు. 2024 అధ్యక్ష ఎన్నికలపై గంపెడు ఆశలు పెట్టుకున్న ట్రంప్.. మధ్యంతర ఎన్నికల కోసం జోరుగా ప్రచారం చేశారు. జో బైడెన్ పై విమర్శలతో విరుచుకుపడ్డారు. దీంతో అమెరికా రాజకీయం రంజుగా మారింది. ఈ మధ్యంతర ఎన్నికలు అధ్యక్షుడు జో బైడెన్‌తో పాటు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అగ్ని పరీక్షగా మారాయి. ఈ ఎన్నికల ఫలితాలు 2024లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు అభ్యర్థిని నిర్ణయిస్తాయి.

# తెలంగాణ స్టేట్ డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ కోపరేటివ్ సొసైటీ ఛైర్మెన్ గా సోమ భారత్ కుమార్....

## సోమ భారత్ కుమార్ కు అభినందనలు తెలిపిన టిఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు...

(శుభ తెలంగాణ /నాంపల్లి) తెలంగాణ స్టేట్ డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ కోపరేటివ్ సొసైటీ ఛైర్మెన్ గా నియమితులైన సోమ భారత్ కుమార్ ను కలిసి అభినందనలు తెలిపిన టిఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు కళ్యాణ్ రావు,లలిత రెడ్డి,జక్కుల లక్ష్మణ్,అజయ్,శివ కుమార్,కృష్ణ, సదానందం,ప్రవీణ్,అశ్విన్ తదితర న్యాయవాదులు కలిసి అభినందనలు తెలిపారు.



### వృద్దులకు చూపును ప్రసాదించిన
# సురక్ష సేవాసంఘం

● రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపి శంకర్ యాదవ్



అబ్దుల్లాపూర్మెట్ పరిధిలోని జన్నూర్మ్ కాలనీలో నివాసం ఉండే పెద్దమనుషులు, అసలే వృద్ధాప్యం,శుక్లాలు వచ్చి కంటి చూపు పూర్తిగా కోల్పోయి దైనందిన కార్యక్రమాలు నిర్వర్తించటానికి కూడా ఎంతో ప్రయాస.ఎంతో భారం..కుటుంబంలో ఆసరాగా నిలిచే పరిస్తిలో కూడా ఎవరూ లేరు.ముసలితనంలో బతుకంతా అందాకారమై తమ బాధను ఎవరితో చెప్పు కోవాలో కూడా తెలియని పరిస్థితిలో ఉన్న అ పండుటాకులు సురక్షని ఆశ్రయించగా వెంటనే స్పందించి సురక్ష సేవాసంఘం శ్రీధనలక్ష్మి ఆప్టికల్స్ వారి సౌజన్యంతో ఆవృద్ధులను చేరదీసి ఉచితంగా కంటి ఆపరేషన్ చేపించి చూపును తిరిగి పునరుద్ధరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్ష సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపి శంకర్ యాదవ్, కంటి వైద్య నిపుణుడు జి.రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు

●తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాల మేరకు...



జనగామ జిల్లా కొడకండ్ల కేంద్రంలోని బాధిత కుటుంబానికి పరామర్శ..
కొడకండ్ల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు పట్టణ రైతు బంధు అధ్యక్షులు గార్లపాటి ఉపేందర్ రెడ్డి మాతృమూర్తి గార్లపాటి మాణిక్యమ్మ ఇ రోజు హఠాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న %దీ=ా% మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము మండల రైతు బంధు అధ్యక్షులు దికొండా వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ కౌన్సిల్ సభ్యులు అందే యాకయ్య , ఏఎంసి డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి భౌతిక దేహాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు మసూరం వెంకటనారాయణ,మా ,, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వల్లూరి రామస్వామి , మా ,నాయకులు దేశగాని శ్రీశైలం మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన మండల నాయకులు



ఈరోజు కురవి మండల కేంద్రంలో వద్దుల మహేందర్ రెడ్డి నివాసం లో డోర్నకల్ నియేజకవర్గ బాద్యులు మాలోత్ నెహ్రు నాయక్ పిలుపు మేరకు టీపీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు.....ఈ సంధ్భరంగా కాంగ్రెస్ పార్టీ మండల బాద్యులు వద్దుల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పేరే ఒక ఫైర్..ఆయన మాటలు ఒక దేర్..అతనే ఒక షేర్...అతడిని చూస్తే, దట్టమైన మేఘాలు అల్లుకుటాయి..అతడు మాట్లాడితే, అధికార పార్టీలకు ముచ్చెమటలు పడతాయి.అదరడు బెదరడు అలుపెరగని పోరాట యోధుడు.జనం కోసం కొట్లాడే నిఖార్సైన నిప్పు కణం..అతని ఆశయాలకు తిరుగులేదు...అతని ఆలోచనలకు ఎదురు లేదు.కుట్రలకు కుంగి పోరు కుతంత్రాలకు వణికిపోరు అందుకే అందరి నాయకుడు అయ్యావు..సమ సమాజం కోసం ప్రతి సామాన్యుడి కోసం నీ వెంట ఉండే జనం కోసం పోరాటం చేస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో కురవి మండల ప్రధాన కార్యదర్శి శ్యామల శ్రీనివాస్,ఎస్టీ సెల్ నాయకులు మాలోత్ హారిలాల్,బిసి నాయకులు ఎడ్ల వెంకన్న,మండల నాయకులు బాదే వీరబద్రం,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుగులోత్ నవీన్ నాయకులు ముత్తిలింగమ్ సోషల్ మీడియా కమీటి బానోత్ కళ్యాణ్,బానోత్ సాయి,సాయి,సాయికిరణ్,దైదా బన్నీ,దాశరద్,శివాజీ తదితరులు పాల్గొన్నారు...

# భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం.







మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి కార్తీక దీపోత్సవం బయ్యారం లో పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయంలో బయ్యారం శివాలయంలో కోటగడ్డ శివాలయంలో వివిధ దేవాలయం లలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగాలకు అభిషేకాలు భక్తులు నిర్వహించారు. సాయంత్రం ప్రతి వాకిళ్ల లో దీపారాధన చేశారు.అనంతరం శివాలయంలో ఉసిరి చెట్ల కింద మహిళలు దీపారాధనలతో పూజలు చేసి తమ భక్తిబావాన్ని చాటారు.తమ కోరిన కోర్కెలు తీరాలని ఆరాదించారు....

# బహదూర్ పల్లి లోని హృద్దులతో కలిసి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించిన సీనియర్ నాయకులు బైరి ప్రశాంత్ గౌడ్.





పిసిసి అధ్యక్షులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఎనముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజిక వర్గంలోని గండిమైసమ్మ మండల పరిధిలోని బహదూర్ పల్లి లో ఉన్నమాత ఓల్డేజ్ హెూమ్ లోని వృద్ధులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు.అనంతరం వారికీ పండ్ల పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కుతుబుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన కొంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరి ప్రశాంత్ గౌడ్ తో పాటు నాయకులూ ఆదిరెడ్డి సురేందర్ రెడ్డి గోపాల్ రెడ్డి. శ్రీనివాస్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కుటుంబానికి అండగా

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ యూనియన్ క్రియాశీలక కార్యకర్త కొల్పుల శ్రీనివాస్ కుటుంబానికి తమ సంఘం అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్ అలీ అన్నారు టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రంగాచారీతో కలసి దౌల్తాబాద్ మండలం దొమ్మాటలో కొల్పుల శ్రీనివాస్ కుటుంబానికి గజ్వేల్ ప్రెస్ క్లబ్ గజ్వేల్ జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు కొల్పుల శ్రీనివాస్ మృతి చెందడం భాధాకరమని వారి కుటుంబానికి యూనియన్ తరపున ప్రెస్ క్లబ్ తరపున పూర్తి స్థాయిలో అండగా ఉంటామని భరోసా కల్పించారు వారితో గజ్వేల్ జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సురేందర్ ప్రధాన కార్యదర్శి మధుసూదనరెడ్డి సీనియర్ జర్నలిస్టులు జమీల్ నాగవెంకట్ రెడ్డి బాల్ నర్సయ్య మచ్చ నర్సింహులు కిరణ్ మహేందర్ రెడ్డి లక్ష్మీనారాయణ లక్ష్మణ్ గ్రామ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ సింహాచలం తదితరులు ఉన్నారు.

### ఉత్తమ ప్రతిభను కనబరిచి కబడ్డీ క్రీడలో జిల్లా స్థాయికి సెలెక్ట్ అయిన కిన్నెరసాని గురుకుల విద్యార్థులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గురుకులం పాఠశాలలో కబడ్డీ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన గిరిజన విద్యార్థులు జోనల్ లెవెల్ లో ఆడి స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ అయిన విద్యార్థులు కాలేజ్ ప్రిన్సిపల్ రవికుమార్ గారి ప్రోత్సాహంతో జిల్లా స్థాయికి సెలెక్ట్ అయ్యారు సెలెక్ట్ అయిన విద్యార్థుల్లో మాలోత్ వెంకటేష్ బాబురావు సిద్దు సాల్మన్ కౌశిక్ విజయ్ వేణు మరియు ఇతరులు ఉన్నారు

# వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రసెమినార్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

● కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలను వ్యతిరేకించండి
●వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సెమినార్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మండా రాజన్న పాల్గొనిమాట్లాడుతూ..
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుబిసవాళ్లు అనే అంశంపై నవంబర్ 15న రవీంద్ర భారతి మెయిన్ హాల్ హైదరాబాదులో ఉదయం 10 గంటలకు సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఈ సెమినార్లో గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. కేరళ గ్రామీణ అభివృద్ధి లోకల్ బాడీ శాఖ మంత్రివర్యులు ఎంబి రాజేష్ . వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పాల్గొంటారని అన్నారు.
కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో రంగ సంవత్సరం చేసి ఉపాధి దెబ్బతీసిందని నిరుద్యోగాన్ని పెంచి గ్రామ ప్రాంతంలో పేదలకు ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 2014 సంవత్సరంలో బిజెపి అధికారంలో వచ్చినప్పటికీ నుండి నిర్వేగం చేస్తుందని దీనికి తీపి కొట్టాలని వారు అన్నారు..
ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు సంవత్సరంలో 200 రోజులు వేతనం 600 ఇవ్వాలని మీ గుర్తింపు కార్డులు కూలీ వెంబడ పారితోషికం 5000 రూపాయలు ట్రైనింగ్ ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి భద్రత జీత బాధ్యతలు పెంపు వీధుల్లోకి తీసుకోవాలని వారిని వీధుల్లోకి తీసుకోవాలని కూలీలల్లో చట్టం పట్ల అవగాహన పెంచాలని రాష్ట్రప్రభుత్వం పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన హక్కుల ఉద్యమించాలని కోసం జరుగుతున్న ఈ సెమినార్ కు మేధావులు కూలీలు మెట్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు...
ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు . వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కార్యదర్శి. బల్లెం ఆనందరావు. తోడుసు యాదగిరి. సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న. మోహన్ చంటి తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

● టిపిసిసి రాష్ట్ర ప్రతినిధి చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో
● ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసిబాణసంచలు పేల్చి జన్మదిన జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజును పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో టిపీసీసీ రాష్ట్ర ప్రతినిధి చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్, సీనియర్ నాయకులు కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,పండాల శంకర్ గౌడ్ విచ్చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ఒక రేవంత్ రెడ్డి మాత్రమేనని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపి ఒకటేనని కేవలం తమ టిఆర్ఎస్ పార్టీ విస్తరణ కోసం బిజెపితో లోపల కుదుర్చుకున్న కేసీఆర్ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి 50 లక్షల సభ్యత్వం ఉందని,కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటినుంచే బూత్ స్థాయిలో కార్యకర్తలను పట్టిష్టం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు.మంగళవారం పుట్టినరోజు జరుపుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు అదేవిధంగా అవినీతి బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వం మీద కొట్లాడే శక్తి ఇవ్వాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ ఈర్లపల్లి సునీత వెంకటరెడ్డి,ఆకుల మమత ఆనంద్, నరాల విశాలసాగర్,పంది శంకరయ్య, మోహన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి,కొండ్రు ప్రవీణ్ కుమార్,తాళ్ల బాలశివుడు గౌడ్, ప్రేమాకర్ రెడ్డి,సాప్పరి రవికుమార్,పెద్దగారి శ్రీకాంత్, మంకాల కరుణాకర్,పంది యాదగిరి,నాగార్జున,చిన్న, రామకృష్ణయాదవ్,సురేందర్, గోపాల్,శ్రీశైలం,సుధాకర్,కిరణ్, నందకిషోర్,ఇమ్రాన్,సోహెల్, సికిందర్,ప్రవీణ్, నరేష్,హరీష్,జొన్న,పెద్దఎత్తున కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బి ఆర్ ఎస్ అండ



జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ,రామన్నగూడెం గ్రామం కార్యకర్త ఉప్పల శంకరయ్య W/0 అరుణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది మండల పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి తెలియజేయగా పార్టీ సభ్యత్వం కలిగిన వారికి తెరాస ఇన్సూరెన్సు పాలసీ వర్తించేలా తెరాస పార్టీ కార్యాలయం కు సమాచారం అందించి సహాయం త్వరగా చేకూరాలె చూడాలని కోరగా

పార్టీ,తెలంగాణ భవన్ వారు వెంటనే స్పందిస్తూ వెంటనే రు 2,00,000/- లక్షల రూపాయల విలువ గల చెక్కుని మంజూరు చేశారు...

? తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి %d% ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి సహకారంతో మంజూరు అయిన చెక్కులను వారి అదేశాల మేరకు...

నామిని(భార్య) ఉప్పల అరుణ గారికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి చెక్కు ను అందజేసిన బిఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ గారు మాట్లాడుతూలి:-

దేశంలోని మొట్టమొదటి సారిగా కార్యకర్తలకు ప్రమాద బీమా చేయించి, అకాల మరణం చెందితే రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి భీమా సౌకర్యం అందించడం జరిగిందన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే కార్యకర్తలనుగుండెల్లోపెట్టుకునేఏకైకపార్టీటిఆర్ఎస్అన్నారు. కార్యకర్తల సమిష్టి కృషితోనే నేడు టిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు అధికారం చేపట్టిందనీ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60బిలక్షల మంది కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కొడకండ్ల మండల తరపున ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి దయాకరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి కైరోజు సత్యనారాయణ , ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యులు భరత్ శ్రీనివాస్ స్థానిక సర్పంచి జిట్టబోయిన లింగయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు మేకల రమేష్ , పార్టీ సీనియర్ నాయకులు బాబు నాయక్ మండల రైతు నాయకులు పర్యపాటి యాదగిరి ఏఎంసీ డైరెక్టర్ శీల ఎల్లప్ప గ్రామ యూత్ నాయకులు ఉపేందర్ పార్టీ నాయకులు సోమ్లా తీగల ఐలమల్లు బాకీ ఎల్లయ్య షీలా అంజయ్య కార్యకర్తలు తదితరులు పల్లగొన్నారు.

# కొంపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



రోడ్డు దాటుతున్న వ్యక్తిని అతి వేగంతో దూసుకొచ్చిన కారు ఢీ-కొట్టిన సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాజన్న సిరిసిల్ల జిల్లా గంబిరావుపేట ప్రాంతానికి చెందిన గొల్లపల్లి రాజు(46) గత కొన్నేళ్ల కిందట నగరానికి వలస వచ్చి జీడిమెట్ల దండముడి ఎంక్లెవ్ దుర్గామాత ఆలయం సమీపంలో కుటుంబ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నారు. అయితే రాజు కొంపల్లి బ్రిడ్జి సమీపంలో కే. వి రెడ్డి నగర్ లో ఓపెన్ ప్లాట్స్ కి వాచ్ మెన్ గా పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి వాటర్ బాటిల్ కోసం 44 జాతీయ రహదారి దాటి తిరిగి పని ప్రదేశానికి రోడ్డు దాటుతున్న సమయంలో మేడ్చల్ నుండి కొంపల్లి వైపుకు అతి వేగంతో దూసుకొచ్చిన కారు రోడ్డు దాటుతున్న రాజును ఢీ కొట్టాడు. రాజు తలకు తీవ్రమైన గాయాలు కాగా . స్థానికులు వెంటనే స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులకు మృతుడి కుమారుడు అఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

# బుగ్గరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో దక్షిణ కాశీగా వర్ధిల్లుతున్న బుగ్గరామలింగేశ్వర ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో కార్తీకమాసం పూర్తయినంతవరకు జాతర సాగుతుందనీ తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఘనస్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,మాజీ మార్కెట్ కమిటీ చెర్మెన్ సత్తు వెంకటరమణ రెడ్డి,ఎంపిపిలు నర్మదా, కృపేష్ , మండల తెరాస అధ్యక్షుడు చీరాల రమేష్ ,యాచారం మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి పాశ్చా బాష ,యాచారం సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డి,యువజన విభాగం అధ్యక్షుడు బద్రీనాథ్ గుప్త,నాయకులు నూతన గంటి శేఖర్ ,బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర 6వ మహాసభలను జయప్రదం చేయండి అరుణోదయపిలుపు

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వెంకట్రాంపురం కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో మంగళవారం అరుణోదయ సాంస్కృతిక సమైక్య తెలంగాణ రాష్ట్ర 6వ మహాసభలో పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది .నక్సల్బరీ. శ్రీకాకుళం గోదావరిలోయ ప్రతిఘట నా సవ్వడుల స్వరాల నుండే అరుణోదయ సంస్థ ఆవిర్భవించింది సుమారుగా అర్ధ శతాబ్ది కాలంగా ఆడుతూ. పాడుతూభూస్వామ్య . సామ్రాజ్యవాదం.మతోన్మాదం. కులోన్మాదం.కలగలిసిన విష సంస్కృతికి వ్యతిరేకంగా నిత్యం తానా ఆటా.పాటా కవిత్వం ద్వారా ప్రజలను మేల్కొల్పుతూ.ప్రజల హృదయాల నుండి భావోద్వేగాల ఊట. అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు . ప్రజాఉద్యమాలకు .విప్లవోద్యమాలకు ఉత్తేజాన్ని నింపుతూ దేశంలో నీ అణగారిన ప్రజల హక్కుల కోసం మనువాద.మతోన్మాద హిందుత్వ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజా ఉద్యమాలకు బాసటగా ఉంటూ. విప్లవ పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల పోరాటాలస్మృతులను ప్రజల మనసుల్లో నింపుతూ .అడుగడుగునా అటంకాలను . నిర్బంధాలను అధిగమిస్తూ ప్రజల బాధలను.గాధలను పాటలు గా మలిచి అను నిత్యం ప్రజా ల ను మేల్కొల్పుతున్న అరుణోదయ సాంస్కృతిక సమైక్య మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా నాయకులు కొండ వెంకటేశ్వర్లు .ఆకుల సుధాకర్. నిమ్మ రాబోయిన సహదేవ్ తాటి వీరభద్రమ్ .నగరాల ఐలయ్య రావుల వెంకన్న. కొండ భిక్షం తదితరులు పాల్గొన్నారు .



# భారీగా నల్ల బెల్లం పట్టివేత



మహబూబాబాద్ జిల్లా సీరోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు ఉదయం తెల్లవారుజామున 5, గంటలకు నమ్మదాగిన సమాచారం రావడంతో కాంపల్లి గ్రామ శివారులో జిల్లాటాస్క్ ఫోర్స్ మరియు సిరోల్ ఎస్ఐ తన సిబ్బందితో వెహికల్ చెకింగ్ చేస్తుండగా, TS28T 5557 నెంబర్ గల లారీలో అక్రమంగా తరలిస్తున్న 25, లక్షల విలువగల 25 టన్నుల (500 బస్తాలు)నల్ల బెల్లం మరియు పట్టికను, పట్టుకొని లారీని సీజ్ చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్, మీడియా కు వివరాలు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. భారీగా నల్ల బెల్లం పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాస్,సిరోల్ ఎస్ ఐ నరేష్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రామరావ్ కు ఎస్ పి శరత్ చంద్ర పవర్,రివార్డులు ను అందించి అభినందించారు. ఈ సమావేశంలో తొర్రూర్ డి.ఎస్.పి రఘు, సీఐ సాగర్, తదితరులున్నారు

# ఎవరూ లేని సమయంలో ఇంట్లో చోరీ

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారి పక్కనే అంగోత్ రవీందర్ ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు పడి ఇంట్లో నగదును , బంగారు వస్తువులను అపహరణకు గురి అయినట్లు ఎస్ ఐ రమాదేవి తెలిపారు . వారు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 7న అంగోత్ రవీందర్ బార్య ఇంటికి తాళం వేసి తన పిల్లలను మహబూబాబాద్ పాఠశాలకు తీసుకొని వెళ్లి మరల సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో ని బీరువా తీసినట్లు ఉండటంతో నగదు బంగారు ఆభరణాలు దొంగలు తీసుకుపోయినట్లు తెలుసుకొని బాదితుడు మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు బయ్యారం ఎస్ ఐ ఎం.రమాదేవి తెలిపారు.. బీరువాను ఓపెన్ చేసి అందులో 20,000 రూపాయలు, బంగారు ఆభరణాలు సుమారుగా 1.5 తులాలు అపహరణకు గురి అయినట్లు తెలిపరు . వీటినీ త్వరలో దొంగలు పట్టు కొని చట్ట పరంగా శిక్షిస్తామని బాదితులకు భరోసా ఇచ్చారు...



# మద్దిరాల మండల హమాలి కమిటీ ఎన్నిక



మద్దిరాల మండల కేంద్రంలో మంగళవారం హమాలి నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. మండల అధ్యక్షుడుగా భూతం సతీష్ ను మండల హమాలి సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సతీష్ మాట్లాడుతూ హమలీలకు పని కల్పించి సామాజిక భద్రత తో కూడిన చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న అని అన్నారు పొద్దస్తమానం పనిచేస్తూ ఒళ్ళు నొప్పులు జ్వరం లతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఎగుమతి దిగుమతి రంగంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నామని అన్నారు. ఈ సంఘం ఐఎఫ్ టి యు అనుబంధ సంగమని వారు తెలియజేశారు. ఈ సమావేశంలోఉపాధ్యక్షుడిగా పులుగుజ్జ వెంకన్న, కోశాధికారి పోతరాజు సతీష్ ను ఎన్నుకోవడంజరిగినది. అనంతరం హమాలి సభ్యులు భూతం అశోక్, లింగరాజు, రమేష్, కాసనబోయిన శంభూ లింగం, పోతరాజు సందీప్, పగిండ్ల అనిల్, మేకల ఉమేష్, అంగిరేకుల మహేష్, లకుమల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# బాచుపల్లి ఫ్లై ఓవర్, రోడ్డు వెడల్పు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి చౌరస్తా వద్ద హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో సుమారు రూ.180 కోట్లతో చేపడుతున్న ఫ్లై ఓవర్ పనులు, రోడ్డు వెడల్పు పనులను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మరియు హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు ప్రజల రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఈఈ వేణుగోపాల్ రావు, ఏఈఈ రమేష్, స్థానిక కమిషనర్ వంశీకృష్ణ మరియు అధికారులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా నందీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

- బాలుర బాలికల హాస్టల్, గ్రామపంచాయతీ సిబ్బందికి పండ్లు సీట్లు పంపిణీ



యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో బి.న్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ నందిశ్వర మహాక్షేత్ర దేవాలయంలో శివునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.యాచారం మండలంలోని బాలికల హాస్టల్ లోని విద్యార్థినిలకు మరియు నందివనపర్తి గ్రామంలో బాలురలా హాస్టల్ లోని బాలులకు అదేవిధంగా గ్రామ పంచాయతీ సిబ్బంది కి పండ్లు మరియు స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ ద్వారా గ్రామంలోని పేద విద్యార్థిని విద్యార్థులకు చేయూతనిస్తూ,పేద కుటుంబాలకు ఎలాంటి కష్టం వచ్చిన నేనునానంటూ ఆదుకునే మనసున్నా మహారాజు అని, గ్రామ ప్రజలా మన్నెలాను అందుకున్న మహా నాయకుడు శేఖర్ రెడ్డి అని ప్రజలు కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండునూరేళ్ళు సుఖ సంతోషాలతో,ఆయువారోగ్యాలతో కలకాలం ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు కొంగళ్ళ జోగిరెడ్డి ,వార్డు సభ్యులు ఓ.రాధికా శేఖర్,బండి ఉమారాణి అలెగ్జాండర్,మేకం శంకర్,గ్రామ పంచాయతీ కారోబార్ నూకం మహేందర్ ,తెరాసా గ్రామ అధ్యక్షులు సుధాకర్,ఉపాధ్యక్షులు బాలరాజు,రమేష్,వెంకటేష్ గ్రామస్తులు,తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అతి పురాతనమైన చరిత్ర కట్టడాలను కాపాడుకోవలి

- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్ వాసులకు చాలామందికి తెలియని విషయం హయత్ నగర్ లో కూతుబ్ షాహీ పాలనలో నిర్మించిన హయత్ బక్షి బేగం యొక్క మసీద్ సమీపంలో ఉన్న ఈ గీర్కా బావి (హతి బౌలి) దాదాపు 400 సంవత్సరాల నాటి నిర్మాణం. అట్టి నిర్మాణం నేడు చెట్లు మరియు చెత్త చెదరం తో నిండిపోవడం చూసి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత హార్టికల్చర్, జిహెచ్ఎంసి పిలిపించి శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఇలాంటి పురాతనమైన కట్టడాలు చాలా ఉన్నాయని వాటిని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని వారు తెలిపారు.హతి బౌలి అంటే ఏనుగుల బావి అని పేరు. కూతుబ్ షాహీ కాలం మూడ అంతస్తుల నిర్మించిన ఇలాంటి బావిలా నుండి నీటిని లాగడానికి ఏనుగులను ఉపయోగించుకోవాలని దానివలన వీటికి ఏనుగుల బావి అనే పేరు కూడా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానికులు నర్సింహా రెడ్డి, జిహెచ్ఎంసి జవాన్ యాదయ్య, సూపెర్వైసోర్ నగేష్ యాదవ్,రాంకీ సిబ్బంది రాము, హార్టికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com